
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 7 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5


### పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి
# ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా అభివృద్ధి చేయాలి
- రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పర్యాటక శోభ
- ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి లను క్షేత్ర స్థాయిలో సందర్శించి, రోప్ వే నిర్మాణ పనుల ప్రాంతాలను పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

2 లో... ▸





### వైభవోపేతంగా...
# గణేష్ శోభాయాత్ర

- వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు
- గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్రను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గాంధీ చౌక్ వద్ద ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించాలని, 9 రోజుల పాటు భక్తితో నవరాత్రి ఉత్సవాలను చేశామని అన్నారు. గణేష్ శోభా యాత్ర వైభవంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్, మేయర్, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.ఖైరతాబాద్ మహా గణేష్ శోభా యాత్ర ముగిసి గంగమ్మ తల్లి ఒడ్డుకు చేరుకుందని, ప్రస్తుతం ఖమ్మం నగరంలో శోభాయాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. గణేష్ దయవల్ల రాష్ట్రంలో

మిగతా 2 లో... ▸



# ఆర్థిక స్థితిగతులు మార్చగలిగేది చదువు ఒక్కటే

### ఎమ్మెల్యే మట్టా రాగమయి

- ఇప్పుడే కష్టపడి చదవండి 70 సంవత్సరాలు సుఖంగా ఉండండి
- విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సత్తుపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):** ప్రతి కుటుంబాన్ని ఆర్థిక స్థితిని మార్చగలిగేది చదువు ఒకటేనని, ఇప్పుడు కష్టపడి చదువుకుంటే జీవితాంతం సుఖంగా బ్రతుకు వచ్చునని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం పోస్ట్ ఆఫీస్ రోడ్ లో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్స్ కళాశాలలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె విశిష్టఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులందరినీ పలకరిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి,ఉన్నత స్థాయికి చేరుకోవటం వలన కుటుంబ ఆర్థిక పరిస్థితి ఆ గ్రామానికి గొప్ప పేరు, తల్లిదండ్రులకు మంచి సంతోషం

మిగతా 2 లో... ▸

# నిమజ్జనం విషయంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు

- ◆ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో వినాయక నిమజ్జన మహోత్సవం నేపథ్యంలో, ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకునే విధంగా, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.మున్సిపల్ కమిషనర్ సూచనల మేరకు మున్నేరు నది ఘాట్ ప్రదేశాల్లో ప్రత్యేకంగా క్రేన్ లను ఏర్పాటు చేసి పెద్ద పరిమాణంలోని వినాయక విగ్రహాల నిమజ్జనం సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అవసరమైన రక్షణ పరికరాలు, లైఫ్ జాకెట్లు,

మిగతా 2 లో... ▸

### తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా
# ఖమ్మం - దేవరపల్లి జాతీయ రహదారి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి
- ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ,దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద

మిగతా 2 లో... ▸

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లాను పర్యాటక రంగంలో ఉన్నతంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణ ప్రాంతం, జాఫర్ బావి మరింత సుందరీకరణ కోసం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. రోప్ వే నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేశారు.కావలసిన వనరులు ఏర్పాటు చేశామని పనులు త్వరితగతిన ప్రారంభించాలని టూరిజం శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. పర్యటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటు ఉండాలని అన్నారు.కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు.ప్రతి కట్టడం పాత చరిత్ర ఆనవాలు పోలి ఉండేలా చూడాలన్నారు. ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు,ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు.సాయంత్రం ఆకర్షణీయమైన లైటింగ్ తో అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు,తదితరులు ఉన్నారు.

## నిమజ్జనం విషయంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు



(మొదటి పేజీ తరువాయి...)

తగినంత మున్సిపల్ సిబ్బందిని విధుల్లో నియమించి భక్తులు నిమజ్జనం చేసే సమయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడడం జరిగింది.పోలీస్, ట్రాఫిక్, ఫైర్ విభాగాలతో సమన్వయం చేసి రాకపోకలు సాఫీగా సాగేందుకు కృషి చేయడం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చినా ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా,సకాలంలో విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు సజావుగా అమలు చేయడం జరిగింది.పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా, నిమజ్జన ప్రదేశాలలో ప్రత్యేకంగా శుభ్రత సిబ్బందిని నియమించి, నది పరిసరాల్లో వ్యర్థాలను తొలగించే చర్యలు కూడా ప్రారంభించబడ్డాయి.మున్సిపల్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరు అధికారులు ఇచ్చిన మార్గదర్శకాలను పాటిస్తూ వినాయక నిమజ్జనం చేయగలిగితే,ఈ మహోత్సవం సురక్షితంగా శాంతియుతంగా ముగుస్తుంది" అని తెలిపారు.

# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర నిర్వహణ





(మొదటి పేజీ తరువాయి...)

మంచి వర్షాలు పడి పంటలు బాగుండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే శక్తి ఆ గణనాథుడు ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు.ఖమ్మం జిల్లా పరిపాలన రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా కలెక్టర్ నేతృత్వంలో నడపడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఖమ్మం నగరానికి మంచి కార్యక్రమాలు చేసిన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు.గత సంవత్సరం మున్నేరు నదికి భారీ వరదలు వచ్చి ఖమ్మం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని,గణనాథుని దయవల్ల బాగా పని చేసి ప్రాణ నష్టం జరగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించి పెద్ద ఎత్తున పునరావాస కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.వినాయకుడి ఆశీర్వాదంతో నగరంలో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అనేక అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలని మంత్రి ఆకాంక్షించారు.గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపు కోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు.సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గణనాథులు నిమజ్జనానికి సిద్ధం అయ్యాయని,మంత్రి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోటు పాట్లను భర్తీ చేశామని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజల మీద విఘ్నేశ్వరుని ఆశీర్వాధం ఉండాలని ప్రజలందరికీ సుఖసంతోషాలు అందాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకోల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి

(మొదటి పేజీ తరువాయి...)

ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు.మంత్రి,అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు,ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి.నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని,నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు.కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని,రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్థితిగతులు మార్చగలిగేది చదువు ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి...)

కలుగుతుందని అన్నారు.22 సంవత్సరాలు కష్టపడి చదివితే సమాజం లో తలెత్తుకొని తిరగవచ్చునని, నాకు ఫోబియా ఉంది ఏదైతే రాదని అంటారు అది చేసి చూపిస్తా అది చేసిందాకా నిద్రపోను అనే పట్టుదల విద్యార్థులు రావాలి, సాధించాలని అన్నారు. చదువుకుండే విలువ ఈ ప్రపంచంలో దేనికి ఉండదు అని,మన దగ్గర నుంచి ఎవరైనా దోచుకోలేనిది చదువు ఒక్కటే మాత్రమే అని, ఆశ స్వచ్ఛంద సంస్థ తరపున విద్యార్థుల కోసం కొన్ని సంవత్సరాల నుంచి మేము ఎంతగానో వారికి సహాయ,సహకారాలు, అండదండలుగా ఉన్నామని, ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. క్రమశిక్షణతో కూడిన చదువును పాటించాలని, రాబోయే 15 సంవత్సరాలలో మీరంతా ఉన్నత స్థాయిలో ఉండి ఇలాంటి కళాశాలలకు చీఫ్ గెస్ట్ గా రావాలని నా చిరకాల కోరిక అన్నారు. ఈ కళాశాలలో కొంత మంది పిల్లలు తల్లిదండ్రులు లేని పిల్లలుసింగిల్ పేరెంటు పిల్లలు ఉన్నారు, వాళ్ళు ఎంతో ఆవేదన వెళ్లబుచ్చుతున్నారని వారికి నేను ఒక మాటగా,ఒక ఎమ్మెల్యే కాకుండా,ఒక తల్లిగా ఎప్పుడు అండగా ఉంటానని కష్టం వచ్చినప్పుడు అమ్మను కలవండి అండగా ఉంటాను అని విద్యార్థులకు తెలియజేశారు. నేను ఒక పేద కుటుంబంలో పుట్టి, ఈరోజు అసెంబ్లీలో మాట్లాడే స్థాయికి ఎదిగినానని, మా కుటుంబంలోనే 25 మంది డాక్టర్లు ఉన్నారని, మహిళలు ఏమి చేయలేరు అనే పదాన్ని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి డిక్షనరీలోనే ఆ పదం లేకుండా చేశాను. ఒక మహిళ తలుచుకుంటే ఏదైనా చేస్తుంది అనేది సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఆశీస్సులతో నేను నిరూపించాను. ఒకానొకప్పుడు ఒక మహిళ నువ్వేం చేస్తావు నన్ను అవమానించి బాధపెట్టిన వాడు నేడు నా అపాయింట్మెంట్ కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని, ఇలాంటి కసి మీ అందరిలో రావాలని, మన ఒక గోల్ పెట్టుకొని చదివితే సమాజం దానంతట అదే మన వైపు తిరిగి గుర్తింపునిస్తుంది అని పిల్లలకు చక్కగా తెలిపారు. మీరు మంచి స్థానంలో ఉంటే,మీ తల్లిదండ్రులతో సమానంగా సంతోషించే వ్యక్తులు మీ గురువులు అని, గురువులు మిమ్మల్ని దెబ్బ కొట్టినా,తిట్టినా అది మీ మంచి భవిష్యత్తు కోసమే తప్ప మీ మీద కోపంతో కాదని మీరు గ్రహించాలని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మనిషి బతికుండగానే చంపేసేది, చెడు కి ఎంత దూరంగా ఉంటే మీరు అంత మంచి స్థానంలో ఉంటారని చక్కగా చదువుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పిల్లలకు తెలిపారు. ఆమె వెంట పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మోటివేషన్ టీం,కాంగ్రెస్ నాయకులు,విద్యార్థులు అధ్యాపకులు ఉన్నారు.

# సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్న తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులకు విద్యా ప్రమాణాలు అందేలా కృషి
- టీచర్స్ డే సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్న తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని, ఒక టీచర్ కి, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా శనివారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ,పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. స్వాగత నృత్యం అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కరోనా కారణంగా టీచర్ల యొక్క ప్రాముఖ్యత మనందరికీ మరోసారి తెలిసిందని,కోవిడ్ సమయంలో పాఠశాలలను మూసి వేసి కంప్యూటర్ ద్వారా బోధన చేశామని, దాని ఫలితంగా పిల్లల విద్యా ప్రమాణాలు సగానికి పైగా పడిపోయాయని కలెక్టర్ తెలిపారు.పిల్లలలో పడిపోయిన ప్రమాణాలు పెంచేందుకు అనేక కార్యక్రమాలను విద్యా శాఖ ద్వారా అమలు చేస్తున్నామని అన్నారు. టీచర్ లేకుండా కేవలం ఆన్ లైన్ వీడియో ద్వారా మనం పిల్లలకు మంచి విద్య అందించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు.తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ అన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు.పిల్లలు చదవడం,రాయడం,అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు.ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదులో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మొదటి స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తితో ఖమ్మం జిల్లా విద్యాశాఖ మరిన్ని మెరుగైన మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు.పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవితకాలం గుర్తుంటుందని అన్నారు. తన చిన్నతనంలో ఇంగ్లీష్ టీచర్ చూపించిన చొరవ కారణంగా,తాను నేడు కలెక్టర్ స్థాయికి ఎదిగానని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిర్వహించి దేశ రాష్ట్రపతి స్థాయికి సర్వేపల్లి రాధాకృష్ణ ఎదిగారని అన్నారు.రాష్ట్రపతి హోదా నిర్వహించిన తర్వాత గొప్ప ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని భావించి మహనీయులు అబ్దుల్ కలాం టీచర్ గా పని చేశారని అన్నారు.గత దశాబ్ద కాలంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకుండా చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగ్గా రాణించేలా కృషి చేశారని ఆయన అన్నారు. నేడు 200 మందికి పైగా ఉపాధ్యాయులకు అవార్డు అందించడం సంతోషంగా ఉందని, ఈ అవార్డు ఉపాధ్యాయులపై మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణం తరగతి గదిలోనే ఉంటుందని అన్నారు. కలెక్టర్, ఎమ్మెల్సీ, మంత్రి, రాష్ట్రపతి పిల్లలైనా ఉపాధ్యాయుల వద్ద విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో బాగా ప్రభావితం చేసిన ఒక ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించే ఉపాధ్యాయుల ఫలితంగా ప్రపంచంలో గొప్ప మార్పులు వచ్చాయని తెలిపారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టీచర్లను ఘనంగా సన్మానించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దీక్ష రైనా, మండల విద్యా శాఖ అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి కుక్కల దాడిలో లైగ దూడ మృతి



పాలేరు: సెప్టెంబర్. 6( ప్రజాజ్యోతి) నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలోని కుమ్మరి బజారు వీధి కుక్కల,దాడి లో లేగ దూడ మరణించింది.వీధి కుక్కలు సంచరిస్తూ మనుషులు,పశువులపై దాడులు చేస్తున్నాయని,ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవటం లేదని గ్రామస్తులు తెలిపారు.అధికారులు తక్షణమే స్పందించి కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు,తెలియజేస్తున్నారు.

## చైర్మన్ మువ్వా విజయబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారపోగు వెంకట్



తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి ):తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబుకు సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాదులోని చైర్మన్ నివాసంలో ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు పొన్నం కృష్ణయ్య దంపతులు



తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామిని తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, పద్మావతి దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారు స్వామివారికి సతీసమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని ఏడుకొండల స్వామిని వేడుకున్నట్లు కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా వారితో పాటు రియల్ ఎస్టేట్ యజమానులు బోనాసి శ్రీనివాసరావు, షేక్ మైముద్ పాషా, శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా నక్కా రాజేశ్వరరావు

- 100% పది ఫలితాలకు అభినందించిన కలెక్టర్ అనుదీప్,శ్రీజ

సత్తుపల్లి సెప్టెంబర్06(ప్రజా జ్యోతి ):గడచిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఫలితాలతో మంచి విజయం సాధించిన కాకర్లపల్లి ఉన్నత పాఠశాల సత్తుపల్లి మండలం ప్రధానోపా ధ్యాయులు ఎన్ రాజేశ్వరరావు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌరవ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, శ్రీమతి శ్రీజ గారిచే ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి వచ్చే విద్యార్థులకు అంకితభావంతో కృషిచేసి, మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రయత్నం చేసిన,తన పాఠశాల ఉపాధ్యాయులకు ఈ విజయం చెందుతుందని, 100% ఫలితాలు తో పాటుగా ఎన్ఎంఎంఎస్ లో సీట్లు సాధించి, విద్యార్థుల యొక్క సత్తా, వారి కృషిని తెలుపుతుందని తెలియజేశారు. ఈ విజయపరంపర ఇకముందు కూడా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను గ్రామ పెద్దలు మరియు మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అందరూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## ఘనంగా కార్మికనేత తీగల క్రాంతి జన్మదిన వేడుకలు



సత్తుపల్లి సెప్టెంబర్06(ప్రజా జ్యోతి ):స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో శనివారం జే.వి.ఆర్ ఓసి,కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు, బాలాజీ,నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పుట్టిన రోజు సందర్భంగాను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ యూనియన్ నాయకుడు క్రాంతి సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో యూనియన్ గెలుపు కోసం సత్తుపల్లిలో కీలక పాత్ర పోషించారని , ఎప్పటికప్పుడు కార్మిక క్షేత్రంలో కార్మికులతో ఎల్లప్పుడు అందుబాటులో ఉండి కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు అని అభినందించారు. భవిష్యత్తులో కార్మిక క్షేత్రంలో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ ,సీతారామరాజు, చిలక రాజయ్య ( ఫిట్ సెక్రటరీ,పి.వి.కే 5 ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , పొట్టి కిరణ్,రషీద్,అప్రోజ్ , నజీర్,డి శ్రీనివాస్, బాజీ, రఫీ, మురళి,రాజేందర్, రాంబాబు,ఈర్ల నాగేష్, డి.రమేష్,రిషి, జి.రమేష్, చార్లెస్,నరసింహారావు, షట్రక్ బాబు,అంజి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోర్సా నవీన్ మృతికి మట్టా నివాళి



సత్తుపల్లి సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) సత్తుపల్లి, వేంసూర్ మండలాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు వారి అన్న అయిన కోర్సా వెంకటేష్ కుమారుడు నవీన్(27) ద్విచక్ర వాహనం సెల్ఫ్ యాక్సిడెంట్ లో శుక్రవారం రాత్రి బుగ్గపాడు లో మృతి చెందినాడు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. చేతికి అంది వచ్చిన కుమారుడు మరణించటం బాధాకరమని తల్లిదండ్రులకు ధైర్యంగా ఉండాలని సంతాపంవ్యక్తం చేశారు. ఆయన వెంట గాదే చెన్నారావు, కమల్ పాషా,దోమా కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా మువ్వా జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్06(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలను నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్, వేములపల్లి మధు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రింగ్ సెంటర్, మువ్వా క్యాంప్ కార్యాలయం లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసుకొని ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.వారు మాట్లా డుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానసా నాని, దొడ్డ రాజేంద్రప్రసాద్, కిషోర్,మువ్వా అభిమానులు ఉన్నారు.

## అనీల్ చౌదరికి ఘన స్వాగతం పలికిన గణేష్ ఉత్సవ కమిటీ



**తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని నూతన కల్లు గ్రామంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు అడపా అనిల్ చౌదరి శుక్రవారం రాత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గణేశునికి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు యువకులు డీజే బాక్సలు వద్ద బతకమ్మ కోలాటం వేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా యువకులను సర్దిచెప్పి కార్యక్రమం విజయవంతంలో తన వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణపతి లడ్డును దక్కించుకున్న మాజీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి దంపతులు



**తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండల కేంద్రంలో రెడ్డీస్ కాలనీలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాన్ని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన స్థానిక భక్తులు శుక్రవారం రాత్రి గణపతి లడ్డు వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాట కార్యక్రమానికి తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ మాజీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి దంపతులు హాజరై వేలంలో లడ్డూను దక్కించుకున్నారు. ఒకరినొకరు పోటీపడి 6,667 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నాడు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ వేలం పాటలో లడ్డూను దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని లంబోదరుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గరిడేపల్లి నారాయణ,మొక్క రాంబాబు,మొక్క కృష్ణార్జున్, మొక్క సత్యనారాయణ, గరిడేపల్లి సత్యం, హరీష్ రెడ్డి మొక్క నరసారావు, నరాల గోపాల్ రెడ్డి,నరసింహారావు,పెరికే రాము,ఉపేంద్ర ,బొడ్డు హర్ష, కుసుమరాజు సత్యనారాయణ, వడ్డాణపు అనిల్ లక్ష్మణ్,పాల్గొన్నారు.

# వినాయకుని నిమజ్జన సందర్భంగా ఉచిత నీటి పంపిణీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం ఖమ్మం స్థానిక కాలవద్దు సెంటర్లో వినాయకుని నిమజ్జనం సందర్భంగా గాయత్రి గ్రానైట్ అధినేత పార్లమెంట్ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి మరియు తోట గోవిందమ్మ రామారావు కలిసి వినాయకుడు నిమర్జనం సందర్భంగా స్థానిక కాలవడిలో ఉచితంగా నీటి బాటిల్స్ ను మరియు నీటిని భక్తజనులకు సరఫరా చేయటం జరిగిందని.

ఈ సందర్భంగా తోట రామారావు



తెలియజేసినారు గత 20 సంవత్సరాల నుండి ఈ విధంగా చేస్తున్నామని వారు తెలియజేసినారు. అదే విధంగా ఈకారిక్రమానికి ముఖ్య అతిథులుగా టి సత్యనారాయణ ఏసీపీ టాస్కోర్స్ వచ్చి ఈ ఉచిత నీటి సరఫరా ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనాన్ని మతసామరస్యంతో జరుపుకోవాలని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ నిమజ్జనాన్ని ఏ దురదృష్టవ సంఘటనలు జరక్కుండా పోలీసు వారికి సహకరించి ప్రశాంతంగా ఈ నిమజ్జనాన్ని జరుపుకోవాలని వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో తోట రమేష్ ఎస్ కే బాబా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతుల పంట పొలాలను పరిశీలించిన రామలింగేశ్వర రావు, ఆపతి రామారావు



**తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి ):** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, తల్లాడ మండల మాజీ అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు శనివారం అన్నారు గూడెం గ్రామంలో రై తుల



పొలాలను పరిశీలించారు. రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభు త్వం విఫలమైతే, బీజేపీ రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేపడుతుంది. రైతు భవిష్యత్తు దెబ్బతినే పరిస్థితిని మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్, ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు వాడవల్లి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తమ్మిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిఏ శాస్త్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బోనకల్,సెప్టెంబర్ 06,(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పీఏగా నియమితులైన వివెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిని మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు గండమాల రాయప్ప,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం రాధాకృష్ణలు శనివారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.మండల మండల పంచాయతీ అధికారిగా మండల ప్రజలకు విశిష్ట సేవలు అందించినట్లు గుర్తు చేస్తూ,అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకోవాలి ఆకాంక్షించారు.

## రావినూతల గ్రామంలో 38000 పలికిన గణేశు లడ్డు

- గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు ధర పలికిన తూర్పు తండా గణేష్ వేలం లడ్డూ
- లడ్డూను దక్కించుకున్న సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ



**బోనకల్,సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి ):** వినయాక చవితి ఉత్సవాల్లో లడ్డూ వేలానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. గణనాథుని చేతిలో నవరాత్రులు పూజలు అందుకున్న ఆ మహా ప్రసాదాన్ని సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని, భోగభాగ్యాలు దక్కుతాయని భక్తులు భావిస్తారు.దీంతో ఎంతైనా వెచ్చించి వేలంలో దక్కించుకోవడానికి సిద్ధపడుతారు.ఈ క్రమంలో రావినూతల తూర్పు తండా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తూర్పు తండా ప్రజలందరి సమక్షంలో జరిగిన లడ్డు వేలంపాట కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుంట రామక్రిష్ణలు సంయుక్తంగా పాల్గొని శుక్రవారం రాత్రి జరిగిన లడ్డూ వేలంలో రూ.38,000 రూపాయలకు ఎన్నడు లేని విధంగా వేలంలో దక్కించుకున్నారు.గతేడాది కంటే ఈసారి అధిక ధర పలికడం గమనార్హం.వేలంలో లడ్డూను దక్కించుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేసి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేలం పాటలో దక్కించుకున్న లడ్డును మేళ తాళాలతో వారి ఇంటి వద్దకు వెళ్ళి అందజేశారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ తండా వాసులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిఏగా మండల ఎంపిఓ వివిఎస్ శాస్త్రి నియామకం



**బోనకల్,సెప్టెంబర్06,(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖ మంత్రి వ్యక్తిగత సహాయకుడిగా (పీ.ఏ) మండల పంచాయితీ అధికారిగా(ఎంపీఓ) గా విధులు నిర్వహిస్తున్న వి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి నియమితులయ్యారు,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం డిప్యూటీ సీఎం కార్యాలయంలో శాస్త్రి విధుల్లో చేరారు, డిప్యూటీ సీఎం పిఏగా విధుల్లో చేరిన శాస్త్రికి పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు,మండల ఎంపీఓగా వివిఎస్ శాస్త్రి మండల ప్రజలకు విశేష సేవలు అందించి ప్రజల మన్నలను పొందారు,ఎంపీఓ పోస్ట్ భర్తీ అయ్యేవరకు ఇన్చార్జి ఎంపీఓగా ఎంపీడీవో ఆర్ రమాదేవి బాధ్యతలు నిర్వహించనున్నట్లు తెలిసింది.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- ముస్తఫానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆర్యోగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. టిబి సాంపిల్స్ కలెక్షన్స్ గురిం చి, ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చే యించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్ర భవన పరిస్థితి ని, ఏమైనా మరమ్మత్తులు అవసరమున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కె. రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గణనాథుని పూజల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్06(ప్రజా జ్యోతి):** పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా,తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాధారణంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి, ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాపీ వర్కర్స్ యూనియన్ ఒక తాటిపై ఉండటం వలన, వినాయక ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని, వందలమంది భక్తులు అన్నదానంలో పాల్గొనటం అభినందనీయమని అన్నారు. నిమజ్జనం కూడా ప్రశాంతంగా చేసుకోవాలని, గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ నిమగ్నానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

- అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా &అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం,బందోబస్తులో పోలీస్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా భక్తులు,సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్ నేపథ్యంలో సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ, మున్సిపల్ , పంచాయతీ రాజ్ , మత్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు.ఊరేగింపు, నిజమజ్జనాల సమయంలో మద్యం సేవించడం,సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిజమజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేశారు.భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణ మూర్తి, ఏసీపీ సంబారాజు,సుశీల్ సింగ్, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.




## నాయుడు పేటలో ఘనంగా నిమజ్జన మహోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం స్థానిక నాయుడు పేట మున్నేరు పరివాహక ప్రాంతంలో నిమజ్జన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేసి సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు సజావుగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది.మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేయడంతో భక్తులు నిశ్చింతగా నిమజ్జనంలో పాల్గొన్నారు. ప్రతి మూలలో పోలీసు బందోబస్తు, లైటింగ్, తాగునీటి సదుపాయాలు, వైద్య శిబిరం వంటి ఏర్పాట్లు ఉండటంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఇంత చక్కగా ఏర్పాట్లు చేసినందుకు మాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు" అంటూ భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. నిమజ్జన ఘట్టం మొత్తం పండుగ వాతావరణంలో సాగింది.

## విద్యార్థుల ఆరోగ్యపరమైన సమస్యలను తెలుసుకోవడానికి వైద్య శిబిరం

- మండల వైద్యాధికారి వేముల స్రవంతి



**బోనకల్, సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో శనివారం మండల వైద్యాధికారి వేముల స్రవంతి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యపరమైన సమస్యలను తెలుసుకోవడానికి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు.పాఠశాలలోని విద్యార్థులందరికీ వైద్య శిబిరాన్ని నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు వైద్యులు తగు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు



**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి :** మండలంలోని కాక ర వాయి గ్రామంలో గణపతి దేవుడి నిమజ్జనం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. 9 రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు చోట్ల లడ్డు వేలంపాట నిర్వహించారు..గణపతి నిమర్జనం సందర్భంగా..లడ్డు వేలం పాటలో వేద పండితులు నవిలే సురేష్ శర్మ ఆధ్వర్యంలో సుమారు పది మందికి పైగా వేలంపాటలో పాల్గొనగా కుమ్మరి బజార్లో నిర్వహించిన గణపతి దేవుడు వద్ద ఇందుర్తి ఉదయశ్రీ, మధుసూదన్ రెడ్డి దంపతులు రు.18016 లకు లడ్డును దక్కించుకున్నారు.. అనంతరం వీధుల్లో మేళ తాళాలు, డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువ కులు సంతోషాలతో డ్యాన్స చేశారు. అనంతరం వినాయకుడిని స్థానిక చెరువులలో నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి సాగనంపారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.